# రోడ్డు అంతా మట్టిమయం






ఆదివారం 9 ఆగస్టు 2026 పేజీలు : 8

# కుడిచెరువుకు గండి



- క్షణాల్లో రంగంలోకి ఇరిగేషన్ అధికారులు
- రైతుల ఆందోళనకు తక్షణ పరిష్కారం..
- నీటిని కాపాడేందుకు ఇరిగేషన్ శాఖ చర్యలు
- నీటిపారుదల శాఖ అధికారి శ్రీకాంత్

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 08:**
వెల్దుర్తి మండల కేంద్రంలోని కుడిచెరువుకు గండి పడిన విషయం రైతుల దృష్టికి రావడంతో, వారు వెంటనే నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించారు. రైతుల సమాచారంపై అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి, చెరువులోని నీరు వృథాగా పోకుండా తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో చెరువులోకి భారీగా వరద నీరు చేరుతున్న సమయంలో గండి పడటంతో నీటి నిల్వకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలిసిన - మిగతా3లో

## సోషల్ మీడియాలో వెనకబడుతున్న
# అందోల్ కాంగ్రెస్!





అభివృద్ధి పనులకు వరుసగా నిధులు..
ప్రచారంలో మాత్రం క్యాడర్ వెనుకంజ

రెండున్నరేళ్లలో రూ.900 కోట్లకు పైగా నిధులు తెచ్చిన ఘనత..
ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఫల్యం

## నామినేటెడ్ పదవుల్లో
# 'స్విచ్' రాజకీయం..?

- చైర్మన్లు, డైరెక్టర్ల ఎంపికపై క్యాడర్‌లో అసంతృప్తి
- పార్టీ కోసం కష్టపడెన వారిని పక్కన పెట్టారా..?
- వ్యక్తుల ప్రభావమే శాసిస్తోందా..?




**కొండాపూర్ ప్రజా జ్యోతి**
కొండాపూర్ మండలంలో నామినేటెడ్ సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్ల ఎంపిక వ్యవహారం పార్టీ క్యాడర్‌లో చర్చకు దారితీస్తోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడిన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోకుండానే కొందరు వ్యక్తుల ప్రభావంతో తమకు అనుకూలంగా ఉన్న - మిగతా3లో

## మెదక్ జిల్లా ఎక్సైజ్ దాడిలో పట్టుబడ్డ గంజాయి



మెదక్( ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో ఎక్సైజ్ డి టి ఎఫ్ బృందం నిర్వహించిన తనిఖీల్లో బీహార్ కు చెందిన శివకుమార్ సాదా వద్ద నుంచి రెండు కిలోల ఎండు గంజాయి 150 గంజాయి చాక్లెట్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య ఆదేశాల మేరకు మెదక్ జిల్లా ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నార్సింగ్ మండల కేంద్రంలో తనిఖీలు చేయగా అక్రమంగా మత్తు పదార్థాలను తరలిస్తున్న వారిని గుర్తించిన అధికారులు శివకుమార్ సాదను అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న గంజాయి మరియు గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ సుమారు లక్ష ఉంటుందని అధికారులు తెలిపారు నిందితుడిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా డీటిఎఫ్ ఇన్స్పెక్టర్ జె గోపాల్ మాట్లాడుతూ గంజాయి విక్రయాలు అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిరంతర నిగా కొనసాగుతుందని తెలిపారు ఈ దాడిలో డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ జె గోపాల్ ఎస్సై బాలయ్య కానిస్టేబుల్ వహీద్ జీవన్ పుండరీకం స్రవంతి పాల్గొన్నారు.

## మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్



మనోహరాబాద్, 08 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను మల్టీ జోన్--× ఐజీపీ శచంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్. శనివారం సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు స్టేషన్ నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఐజీపీ మాట్లాడి, పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, కార్యాలయ నిర్వహణ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా నూతన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక చర్యలు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి, అవసరమైన సూచనలు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్, డీఎస్పీ తూప్రాన్ నరేందర్ గౌడ సీఐ తూప్రాన్ శ్వెంకటరాజగౌడ్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## పేదల కళ్లలో వెలుగు నింపుతున్న రాజన్న ఫౌండేషన్..

రాజకీయాలకు అతీతంగా.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాజన్న సేవలు
కంటి పరీక్ష నుంచి కళ్లద్దాల వరకు.. పేదల కోసం పూర్తి ఉచిత సేవ
ఉచిత కంటి పరీక్షలు.. ప్రత్యేకంగా తయారు చేసిన అద్దాల పంపిణీ





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 08 : ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా గత నెలలో వెల్దుర్తి మండల ప్రజల కోసం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం (ఐ క్యాంపు)లో నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా కంటి అద్దాలను తయారు చేయించి, నేడు వెల్దుర్తి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన వైద్య సేవలు పొందలేని పేద, సామాన్య ప్రజలకు అండగా నిలవడమే రాజన్న ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులోనూ నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు రాజన్న ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హనుమన్నగారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్, ఆముద ఆంజనేయులు, నరసింహారెడ్డి, కిష్టా గౌడ్, శేఖా గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, రాజన్న ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై జారిపడి కార్మికుడు మృతి

ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా పోచారం జోడిమెట్ల హరి హర కన్స్ట్రక్షన్ లో విషాదం జరిగింది మధ్యప్రదేశ్ కు చెందిన వినోద్ కుమార్( 37) భవన కార్మికుడు 15వ అంతస్తులో పెయింట్ వేస్తుండగా భవనం పైనుంచి ప్రమాదవశాత్తు శనివారం కిందపడి మృతి చెందాడు తోటి భవన కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోచారం ఐటీ కారిడాల్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు

## కుడిచెరువుకు గండి..

-మొదటిపేజీ తరువాయి

వెంటనే స్థానిక ఇరిగేషన్ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది క్షేత్రస్థాయికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి గండి పడిన ప్రాంతాన్ని పూడ్చే పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. చెరువులో నిల్వ ఉన్న నీటిని కాపాడటంతో పాటు, గండి మరింత విస్తరించకుండా అధికారులు చేపట్టిన చర్యలు రైతుల్లో భరోసా నింపాయి. రైతుల సమాచారం.. అధికారుల స్పందన.. నీటి వనరుల పరిరక్షణకు సమన్వయ చర్యలు అనే విధంగా సాగిన ఈ చర్యలపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే గుర్తించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిన నీటిపారుదల శాఖ అధికారులను రైతులు అభినందించారు.

## ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారి కృషితో మెదక్ నియోజకవర్గంలో సాగునీటి పనులు వేగవంతం



మెదక్( ప్రజా జ్యోతి ) 3 ప్రధాన ప్రాజెక్టులకు రూ.కోట్ల నిధులకు ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపిన I&CAD శాఖ మెదక్ నియోజకవర్గంలో దెబ్బతిన్న సాగునీటి వనరులను శాశ్వతంగా పునరుద్ధరించేందుకు మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ గారి చొరవ మరియు నిరంతర ఫాలోఅప్ ఫలితంగా పనులు వేగవంతమయ్యాయి. ఎమ్మెల్యే గారి విజ్ఞప్తి మేరకు నీటిపారుదల శాఖ జుఅస్త్రఅవవతీ-అఅ-జస్త్రఅవట గారు క్రింది 3 పనులకు ప్రభుత్వ అనుమతి కోసం తుది ప్రతిపాదనలను పంపారు.

**వేగవంతమైన పనుల వివరాలు:**

1. రాయనపల్లి ప్రాజెక్ట్ కాలువ వ్యవస్థ - దెబ్బతిన్న భాగాల శాశ్వత మరమ్మత్తు
2. ఖజానా చెరువు, ఆసులాపల్లి - దెబ్బతిన్న భాగాల శాశ్వత మరమ్మత్తు
3. పెద్ద చెరువు, హవేలిఘ్నపూర్ - నా/ఖీ బండ్ కొట్టుకుపోయిన భాగం శాశ్వత మరమ్మత్తు

ఈ పనులన్నీ ఖీణ= నిధుల కింద చేపట్టనున్నారు. ప్రభుత్వం నుండి వెంటనే అనుమతి వచ్చిన తరువాత పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ ప్రాజెక్టుల పునరుద్ధరణతో వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతులకు తీవ్ర మేలు జరుగుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని డా. మైనంపల్లి రోహిత్ గారు అన్నారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరగా అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు.

# బడిపై బాధ్యత...విద్యార్థులపై మమకారం..





**ఉపాధ్యాయుడిగా పాఠాలు.. ప్రధానోపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతర శ్రమ!**

**ప్రధానోపాధ్యాయుడిగా పరిపాలన.. సేవాతత్పరుడిగా సమాజానికి ఆదర్శం**

**గణితంపై భయం పోగొట్టి.. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ.. పాఠశాల అభివృద్ధికి కొత్త బాటలు వేస్తున్న విద్యావేత్త**

**వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాలకు దిక్సూచిగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 08:** ఉపాధ్యాయుడు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు.. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ప్రధానోపాధ్యాయుడు అంటే కేవలం పాఠశాల నిర్వహణ చూసే అధికారి కాదు.. పాఠశాల అభివృద్ధికి నాయకత్వం వహించే సారథి. ఈ రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తిగా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. విద్యార్థులపై ప్రేమ.. బోధనపై మక్కువ.. పాఠశాల అభివృద్ధిపై పట్టుదల.. సమాజం పట్ల బాధ్యత.. ఈ నాలుగు లక్షణాలను తన పనితీరులో మేళవిస్తూ ముందుకు సాగుతున్న సాంబయ్య సేవలు పాఠశాలకే కాకుండా చుట్టుపక్కల ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

### గణితం అంటే భయం కాదు.. ఆసక్తి కలిగించే సబ్జెక్ట్!

చాలామంది విద్యార్థులకు గణితం అంటే కొంత భయం ఉంటుంది. కానీ ఆ భయాన్ని పోగొట్టి.. "గణితాన్ని అర్థం చేసుకుంటే అది ఎంతో సులభం" అనే నమ్మకాన్ని విద్యార్థుల్లో కల్పించడమే లక్ష్యంగా సాంబయ్య బోధనా విధానాన్ని కొనసాగిస్తున్నారు. కృత్యాధార బోధన,టి ఎల్ ఎం లు, నమూనాలు, ప్రయోగాత్మక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం వంటి ఆధునిక విధానాలను ఉపయోగిస్తూ గణితాన్ని విద్యార్థులకు చేరువ చేస్తున్నారు. పుస్తకంలోని ప్రశ్నకు సమాధానం చెప్పడం మాత్రమే కాకుండా.. ఆ ప్రశ్న ఎందుకు వచ్చింది? దాన్ని ఎలా ఆలోచించాలి? సమస్యను ఏ విధంగా పరిష్కరించాలి? అనే దిశగా విద్యార్థులను ఆలోచింపజేస్తున్నారు.

దీంతో విద్యార్థుల్లో కేవలం గణిత పరిజ్ఞానం మాత్రమే కాకుండా.. తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెరుగుతున్నాయి.

### పదో తరగతి ఫలితాలే లక్ష్యం.. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక నజర్!

పదో తరగతి విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ముందస్తు ప్రణాళికతో బోధన కొనసాగిస్తున్నారు. 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన వందకు వంద శాతం ఉత్తీర్ణత చూపినందుకు, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ ఎంపీ రఘునందన్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ కలసి ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య అని వారు అభినందించారు. ఒక విద్యార్థి వెనుకబడితే.. "వాడు చదవడం లేదు" అని వదిలేయకుండా ఎందుకు వెనుకబడుతున్నాడు? ఎక్కడ సమస్య ఉంది? ఎలా ముందుకు తీసుకురావాలి? అనే దానిపై దృష్టి పెట్టడం ఆయన ప్రత్యేకతగా చెప్పవచ్చు. ప్రత్యేక రెమిడియల్ తరగతుల ద్వారా విద్యలో వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకువస్తూ.. "ఒక్క విద్యార్థి కూడా వెనుకబడకూడదు" అనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.దినసరి పునశ్చరణ తరగతులు, వారాంత పరీక్షలు, అంశాల వారీగా విద్యార్థుల ప్రతిభ విశ్లేషణ, వ్యక్తిగత పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

### ప్రభుత్వ పాఠశాలంటే తక్కువ కాదు.. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారు!

ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో ఉన్న కొన్ని అపోహలను తొలగించేందుకు కూడా సాంబయ్య కృషి చేస్తున్నారు. విద్యార్థులకు మంచి వాతావరణం, నాణ్యమైన బోధన, అవసరమైన సదుపాయాలు అందిస్తే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఏ స్థాయిలోనైనా రాణించగలరనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. ఈ ఆలోచనతోనే పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, దాతలు, ఎస్ఎంసీ సభ్యులను భాగస్వాములను చేస్తున్నారు. విద్యార్థుల సమావేశాలు, ప్రార్థనా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పండుగల నిర్వహణకు ఉపయోగపడేలా సుమారు రూ.30 వేల స్వంత నిధులతో ఆధునిక పోడియంను ఏర్పాటు చేశారు.

అంతేకాకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనవంతుగా సుమారు రూ.30 వేలతో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఇవి పెద్ద పెద్ద ప్రచార కార్యక్రమాల కోసం చేసిన పనులు కావు.. విద్యార్థులకు ఏది అవసరమో గుర్తించి, ఆ అవసరాన్ని తీర్చాలనే ఆలోచనతో చేసిన సేవలు. ఇదే ఆయన పనితీరులోని ప్రత్యేకత.

### మార్కుల కోసం మాత్రమే కాదు.. జీవితానికి ఉపయోగపడే విద్య!

విద్యార్థి జీవితంలో పుస్తక జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వం, సామాజిక బాధ్యత, సృజనాత్మకత కూడా అవసరమనే ఆలోచనతో పాఠశాలలో వివిధ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా సేవాభావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందిస్తున్నారు.

కరాటే శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఆత్మరక్షణతో పాటు ధైర్యసాహసాలను పెంచుతున్నారు.

యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు.

ఆన్‌లైన్ డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీస్తున్నారు.

చెలిమి కార్యక్రమం ద్వారా పరస్పర గౌరవం, స్నేహభావం, మానవతా విలువలను పెంపొందిస్తున్నారు.

ఇక మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, నాయకత్వ లక్షణాలపై పుస్తకాల్లో చదివే జ్ఞానాన్ని ఆచరణాత్మకంగా అందిస్తున్నారు.

### బడిబాటలో ఇంటింటికీ వెళ్లి.. విద్యార్థులను తిరిగి బడికి తీసుకొస్తూ!

పాఠశాల అభివృద్ధి అంటే కేవలం భవనాలు, ఫలితాలు మాత్రమే కాదని.. పాఠశాల గడప దాటాల్సిన ప్రతి విద్యార్థి బడిలో ఉండేలా చూడటం కూడా బాధ్యతేనని భావిస్తున్నారు.

చదువుకు దూరమైన విద్యార్థుల ఇళ్లకు స్వయంగా వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడటం, విద్య ప్రాముఖ్యతను వివరించడం, పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు ప్రయత్నించడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

తల్లిదండ్రులతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ.. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నారు.

### ప్రధానోపాధ్యాయుడిగా.. అందరినీ కలుపుకుపోయే నాయకత్వం!

ఒక పాఠశాల విజయవంతం కావాలంటే ప్రధానోపాధ్యాయుడి ఒక్కరి కృషి సరిపోదు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం అందరూ కలిసి పనిచేయాలని సాంబయ్య భావిస్తున్నారు. అందుకే ఉపాధ్యాయ బృందాన్ని సమన్వయం చేస్తూ.. విద్యా ప్రణాళికలు రూపొందిస్తూ.. సమయపాలన, క్రమశిక్షణ, నాణ్యమైన బోధన, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

"నేను మాత్రమే కాదు.. మన పాఠశాల ముందుకు వెళ్లాలి" అనే ఆలోచనతో బృందాన్ని నడిపించడం ఆయన నాయకత్వంలో కనిపించే మరో ప్రత్యేకత.

### పచ్చదనం నుంచి పరిశుభ్రత వరకు.. పాఠశాలకు కొత్త రూపు!

పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండటంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు హరితహారం, కిచెన్ గార్డెన్ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

శాస్త్రీయ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పండుగలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

### విద్యార్థులే ఆయనకు అసలైన గుర్తింపు!

ఒక ఉపాధ్యాయుడి సేవలకు అసలైన కొలమానం అతని మాటలు కాదు.. అతని బోధనతో మారిన విద్యార్థుల జీవితాలు.

తరగతి గదిలో గణితాన్ని బోధిస్తూ.. పాఠశాల పరిపాలనలో సమర్థత చూపుతూ.. అవసరమైన చోట తన వంతు సహాయం అందిస్తూ.. విద్యార్థుల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ ముందుకు సాగుతున్న శ్రీ బి. సాంబయ్య సేవా దృక్పథం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

### ఉపాధ్యాయుడిగా పాఠాలు.. హెచ్ఎంగా నాయకత్వం.. సేవాతత్పరుడిగా ప్రత్యేక ముద్ర!

గణిత ఉపాధ్యాయుడిగా జ్ఞానాన్ని పంచుతున్నారు.. ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాలకు దిశానిర్దేశం చేస్తున్నారు.. సేవాభావంతో సదుపాయాలు కల్పిస్తున్నారు..సామాజిక బాధ్యతతో విద్యార్థులను బడిలో నిలుపుతున్నారు..మార్గదర్శిగా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. అందుకే శ్రీ బి. సాంబయ్య పేరు కేవలం ఒక ప్రధానోపాధ్యాయుడి పేరుగా కాకుండా.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమించే ఓ విద్యావేత్తగా వెల్దుర్తి ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. పాఠశాలను మార్చాలంటే ముందుగా ఆలోచన మారాలి..విద్యార్థుల భవిష్యత్తు మార్చాలంటే ముందుగా వారి మీద నమ్మకం ఉండాలి..ఆ నమ్మకంతోనే ముందుకు సాగుతున్న ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య సేవా ప్రస్థానం.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఓ స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తోంది.

# రోడ్డు అంతా మట్టిమయం





-బురదమయంగా జిన్నారం--బొంతపల్లి రహదారి
-మొరం మట్టి టిప్పర్లతో రోడ్డంతా బురదమయం
-చిన్నపాటి వర్షానికే జారుడుగా మారుతున్న రహదారి
-రాత్రింబవళ్లు వందలాది మంది కార్మికుల రాకపోకలు
-ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు

**జిన్నారం(ప్రజాజ్యోతి)** జిన్నారం--బొంతపల్లి ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు, పారిశ్రామిక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బొంతపల్లి పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమలకు మొరం, మట్టిని తరలించే టిప్పర్లు వందల సంఖ్యలో ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో టిప్పర్ల టైర్లకు అంటుకున్న మట్టి రోడ్డుపైకి చేరుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా ఆ మట్టి మొత్తం బురదగా మారి రహదారిపై పేరుకుపోతోంది. ఈ మార్గం గుండా బొంతపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో పనిచేసే వందలాది మంది కార్మికులు రాత్రింబవళ్లు రాకపోకలు సాగిస్తుంటారు. కార్మికులతో పాటు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. ప్రస్తుతం రోడ్డుపై బురద పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టిప్పర్లే కారణమా?**

పరిశ్రమలకు మొరం, మట్టిని తరలించే టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్న సమయంలో రోడ్డుపై మట్టి పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ.. నిబంధనలు అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని చెబుతున్నారు.

**ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత?**

రోడ్డుపై బురద కారణంగా ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని, భారీ వాహనాల రాకపోకల మధ్య ప్రమాదాలు జరిగే అవకాశం మరింత పెరుగుతోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రహదారి పరిస్థితిపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.

**అధికారులు స్పందించాలి**

జిన్నారం--బొంతపల్లి రహదారిపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి రహదారిని శుభ్రం చేయాలని వాహనదారులు, కార్మికులు కోరుతున్నారు. పరిశ్రమల నుంచి మొరం, మట్టిని తరలించే టిప్పర్ల రాకపోకలను అధికారులు పర్యవేక్షించాలని, రోడ్డుపై మట్టి పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు ప్రయాణించే ఈ ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## శ్రీ సికింద్లాపురం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మెదక్ జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 08:** శివ్వంపేట మండలం సికింద్లాపురం గ్రామ శివారులో గల సికింద్లాపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని శనివారం మెదక్ జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ శ్రీమతి నీలిమ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మేజిస్ట్రేట్ నీలిమకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేదాశీర్వచనం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాస్, జూనియర్ సహాయకులు ఎస్.నరసింహారెడ్డి,ఆలయ అర్చకులు ధనుంజయ శర్మ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ టెంపుల్‌లో నూతన రూమ్ నిర్మాణం..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్×లో భక్తుల సౌకర్యార్థం కొత్త రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం జరిగే సామూహిక గణేష్ నవరాత్రులు మరియు దుర్గామాత నవరాత్రుల వేడుకల సమయంలో భక్తులకు,

# నామినేటెడ్ పదవుల్లో 'స్విచ్' రాజకీయం?

-మొదటిపేజీ తరువాయి

వారికే పదవులు కట్టబెట్టారనే ప్రచారం పార్టీలో జోరుగా సాగుతోంది.

**గెలిపించని వారే పెత్తనం చేస్తున్నారా..?'**

సర్పంచ్, వార్డు సభ్యులుగా ప్రజల మద్దతుతో గెలిచిన వారికి కాకుండా, ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలవని కొందరు వ్యక్తులు పార్టీలో కీలక నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నారనే అసంతృప్తి పలువురు నాయకుల్లో వ్యక్తమవుతోంది. సామాజిక సమీకరణాలు, వ్యక్తిగత పరిచయాలు, ఆర్థిక వ్యవహారాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పదవుల ఎంపిక జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఐదేళ్లు కష్టపడ్డా గుర్తింపు దక్కలేదని ఆవేదన**

మల్కాపూర్ గ్రామానికి చెందిన ఓ నాయకుడు పార్టీ అధికారంలోకి రావాలని, తమ ఎమ్మెల్యే గెలవాలని ఆకాంక్షిస్తూ ఐదేళ్లపాటు కష్టపడ్డానని, చెప్పులు లేకుండా సైతం పార్టీ కోసం తిరిగానని తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. సొసైటీ చైర్మన్ పదవిని ఆశించినప్పటికీ తనను కనీసం పరిగణనలోకి తీసుకోలేదని మనస్తాపానికి గురై పార్టీ మారినట్లు చర్చ జరుగుతోంది.

**రెండుసార్లు సర్పంచ్‌గా గెలిచినా పదవి దక్కలేదా..?**

మరో నాయకుడు రెండు పర్యాయాలు సర్పంచ్‌గా ఎన్నికై ప్రజల మద్దతు పొందినప్పటికీ, ఈసారి సొసైటీ చైర్మన్ పదవిని ఆశించి భంగపడ్డానని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. తాను ప్రజల ద్వారా రెండుసార్లు ఎన్నికైనప్పటికీ, ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలవని కొందరు వ్యక్తులు తమపై పెత్తనం చేస్తూ పదవి రాకుండా చేశారని ఆయన తన అనుచరుల వద్ద వాపోయినట్లు సమాచారం.

**పార్టీ మారిన వారికే ప్రాధాన్యమా..?**

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ వస్తున్న వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు లభిస్తున్నాయని, పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న విధేయులకు మాత్రం గుర్తింపు దక్కడం లేదనే చర్చ మండల కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. దీంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న క్యాడర్‌లో అసంతృప్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

**అభిప్రాయ సేకరణ లేకుండానే ఎంపిక చేశారనే ఆరోపణలు**

మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ క్యాడర్, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకోకుండానే కొందరి సూచనలతో నామినేటెడ్ పదవుల ఎంపిక జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీ కంటే వ్యక్తుల ప్రభావమే ఎక్కువైందని పలువురు నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం.

**భవిష్యత్ ఎన్నికలపై ప్రభావం పడుతుందా..?**

ప్రస్తుతం నెలకొన్న అసంతృప్తి భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థలు, ఇతర ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిజమైన విధేయతతో పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పించకపోతే క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికైనా పార్టీ అధిష్టానం క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన అవకాశాలు కల్పించాలని నేతలు కోరుతున్నారు.

# మన్నాన్‌పల్లిలో ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు.





**కొత్త పాలకవర్గం ఏడు నెలల్లో గ్రామం అభివృద్ధి పరుగులు..**
**మారుతున్న గ్రామ రూపురేఖలు..**
**సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు..**


**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్నాన్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన కేవలం ఏడు నెలల్లోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో గ్రామ రూపు రేఖలు మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న రహదారులకు సీసీ రోడ్ల రూపంలో శాశ్వత పరిష్కారం లభిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో బురద, గుంతలతో ఇబ్బందులు పడే పరిస్థితికి చెక్ పడనుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



**అభివృద్ధికి ప్రాధాన్యత..**
**మౌలిక వసతులపై దృష్టి**

గ్రామ సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్వాక్రా మహిళా సంఘం భవనం, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం వంటి పనులు చేపట్టడం పట్ల మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. కొత్త పాలకవర్గం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.



**సర్పంచ్ పనితీరుపై గ్రామస్తుల హర్షం**

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పనులను వేగవంతం చేస్తున్న సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి పనితీరుపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. రహదారులు, భవనాలు, మౌలిక వసతుల కల్పనతో మన్నాన్‌పల్లి గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని వారు పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని మరింత సుందరంగా, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉండకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు.జ



## నల్లవాగు ప్రాజెక్టుకు భారీ వరద పోటు.

**4,260 క్యూసెక్కుల వరద ఉధృతి.. 1,494 అడుగులకు చేరిన నీటిమట్టం**



కల్హే ర్. 8.ఆగస్టు. ప్రజా జ్యోతి ఉమ్మడి. కల్హే ర్ సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి 4,260 క్యూసెక్కుల వరద ప్రవాహం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ మల్లేశం శనివారం ఉదయం వెల్లడించారు.

**పూర్తి స్థాయి దాటి నీటిమట్టం**

ప్రాజెక్టు నీటిమట్టం 1,493 అడుగులు కాగా, ప్రస్తుతం 1,494 అడుగులకు చేరినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు అలుగు ద్వారా దిగువకు 4,139 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా మరో 121 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది.

**దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక**

వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో అలుగు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వాగులు, కాలువలు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

## పత్తి పంటలో నీళ్లు.. రైతుల్లో ఆందోళన .

**భారీ వర్షాలతో ఫతేపూర్. కల్హే ర్. మార్థి శివారులో జలమయమైన పత్తి చేన్లు**



**కల్హేర్:. 8.ఆగస్టు. ప్రజా జ్యోతి** మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులో కురిసిన భారీ వర్షాలకు పత్తి చేన్లు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పొలాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో పత్తి పంట దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటంతో పత్తి మొక్కల వేర్లు కుళ్లిపోయి, మొక్కలు ఎండిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు నీటిపాలయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొంటున్నారు. పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే బయటకు మళ్లించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా కాలువలు, నీటి పారుదల మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని, పంట పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులు సూచించారు. దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అలానా పరిశ్రమ

**పరిశ్రమ వల్ల వాయు, జల కాలుష్యం నిద్రమత్తులో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు**

**వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే పీసీబీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**బీఆర్ఎస్ వార్డు నం 2 ఇన్‌చార్జ్ ఇంద్రారెడ్డి హెచ్చరిక**

**జహీరాబాద్, ఆగస్టు 08(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్న అలానా పరిశ్రమపై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వార్డు నం.2 ఇన్‌చార్జ్ ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పరిశ్రమ నుంచి వెలువడు తున్న వ్యర్థాల కారణంగా వాయు, జల కాలుష్యం ఏర్పడుతోందని, దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. సాయంత్రం వేళల్లో కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో ముఖ్యంగా సాయంత్రం వేళల్లో కాలుష్య సమస్య ఎక్కువగా కనిపిస్తోందని అన్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో గాలి కలుషితమవుతోందని, ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకోలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. మరోవైపు పరిశ్రమ వ్యర్థాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావంతో స్థానిక ప్రజలు అనారోగ్య సమస్య లకు గురవుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారు లు ఏం చేస్తున్నారు? పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత కాలుష్య నియంత్రణ మండలి అధికారులపై ఉందని ఇంద్రారెడ్డి అన్నారు. పరిశ్రమలో కాలుష్య నియంత్రణ ప్రమాణాలు పాటిస్తున్నారా ? వ్యర్థాలను నిబంధనల ప్రకారం శుద్ధిచేస్తున్నారా ? గాలి, నీటి కాలుష్యం పై నిరంతరం పర్యవేక్షణ జరుగు తోందా ? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. "ప్రజలు సమస్యతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత కూడా క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది" అని విమర్శించారు..ప్రత్యేక విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. అలానా పరిశ్రమపై ప్రత్యేక విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పరిశ్రమకు సంబంధించిన కాలుష్య నియంత్రణ అనుమతులు, పర్యావరణ నిబంధనల అమలు, వ్యర్థాల నిర్వహణ, గాలి మరియు నీటి నాణ్యత తదితర అంశాలను పరిశీలించాలని కోరారు. అలాగే కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో



శాస్త్రీయ పద్ధతిలో గాలి, నీరు, మట్టి నమూనాలను సేకరించి ప్రయోగ శాలల్లో పరీక్షలు నిర్వహించాలని, ఆ నివేదిక లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. నష్టపోయిన ప్రజలకు పరిహారం చెల్లించాలి పరిశ్రమ వల్ల ఎవరైనా ప్రజలు, రైతులు లేదా ఇతర వర్గాలు నష్టపోయినట్లు అధికారిక విచారణలో తేలితే బాధితులకు న్యాయమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, జీవనోపాధి, పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా పరిశ్రమ కార్యకలా పాలు కొనసాగితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. పరిశ్రమల అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని బలి చేయడాన్ని మాత్రం సహించబోమని అన్నారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలి జ"కాలుష్య సమస్యపై సంబంధిత అధికారులు వారం రోజుల్లోగా స్పందించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమగ్ర విచారణకు చర్యలు ప్రారంభించాలి. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా ఇదే విధంగా నిర్లక్ష్యం చేస్తే స్థానిక ప్రజలతో కలిసి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతాం. అవసరమైతే కార్యాలయ ముట్టడికి కూడా వెనుకాడం" అని ఇంద్రారెడ్డి హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబం ధించిన ఈ సమస్య పై జిల్లా యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. కాలుష్యా నికి కారణాలు ఏమిటో నిపుణులతో పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించి నట్లు తేలితే బాధ్యులపై కఠినమైన చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ప్రజలకు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛ మైన నీరు అందడం వారి ప్రాథమిక హక్కు. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు" అని ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## సదాశివపేటలో దొంగల బీభత్సం

**భవాని మాత ఆలయంలో హుండీ చోరీ.. వరుస దొంగతనాలతో ప్రజల్లో భయాందోళన**




సంగారెడ్డి,ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో దొంగలు బీభత్సం సృష్టించారు. గురునగర్ కాలనీలోని శ్రీ భవాని మాత దేవాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు హుండీని చోరీ చేసి అందులోని నగదును అపహరించారు. అనంతరం హుండీని ఆలయానికి సమీపంలోని ప్రాంతంలో పడేసి పరారయ్యారు. ఈ ఘటనతో గురునగర్ కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికే నెల రోజుల వ్యవధిలో పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. రాత్రి వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. సమాచారం అందుకున్న సదాశివపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆలయం పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తూ దుండగుల కదలికలపై ఆరా తీస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పట్టణంలో వరుస దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# గుమ్మడిదలలో అంగరంగ వైభవంగా బోనాలు

## -ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**గుమ్మడిదల(ప్రజాజ్యోతి)** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో శనివారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలను ప్రజలంతా ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గుమ్మడిదల ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాము నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుమ్మడిదల ప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.





ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వెనకబడుతున్న అందోల్ కాంగ్రెస్!

**అభివృద్ధి పనులకు వరుసగా నిధులు.. ప్రచారంలో మాత్రం క్యాడర్ వెనుకంజ**

**రెండున్నరేళ్లలో రూ.900 కోట్లకు పైగా నిధులు తెచ్చిన ఘనత.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఫల్యం**

**ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ ఏది?**

**జీవో నుంచి పనుల వరకు వివరించడంలోనూ నిర్లక్ష్యం**

**అల్లాదుర్గం--మెటల్‌కుంట రోడ్డుకు రూ.217 కోట్లు.. త్వరలో టెండర్లు**

**గత పదేళ్లలో పట్టించుకోని రోడ్డుకు మోక్షం.. అయినా ప్రచారంలో కాంగ్రెస్ మౌనం!**

**అందోల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి జరుగుతోంది.. కానీ ప్రచారం మాత్రం జరగడం లేదా? మంత్రి దామోదర రాజనర్సింహ హయాంలో అందోల్ నియోజకవర్గానికి వరుసగా అభివృద్ధి పనులు, నిధులు మంజూరవుతున్నప్పటికీ.. వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు వెనుకబడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. గత పదేళ్లలో పెద్దగా కనిపించని అభివృద్ధి పనులకు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యం లభిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకురావడంతో పాటు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రహదారులు, విద్య, మౌలిక వసతుల పనులకు ప్రభుత్వం నుంచి అనుమతులు, నిధుల మంజూరుకు మంత్రి దామోదర రాజనర్సింహ కృషి చేస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ అభివృద్ధి వివరాలు సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరాల్సిన స్థాయిలో ప్రచారం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రతిపక్షాలకు ఇదే అదునా?**

కాంగ్రెస్ ప్రచార లోపాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ‘జీవోలు వస్తున్నాయి కానీ పనులు ఎక్కడ?’ అంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు సమర్థవంతంగా కౌంటర్ ఇవ్వడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి పనులు కేవలం జీవోతోనే పూర్తయ్యే ప్రక్రియ కాదని.. ముందుగా పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు, సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియ తదితర దశలు పూర్తయిన తర్వాతే పనులు ప్రారంభమవుతాయని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. జీవో రావడం అంటే పనికి ప్రభుత్వ ఆమోదం లభించిన తొలి కీలక అడుగు. ఆ తర్వాత నిధులు, టెండర్లు, పనుల అప్పగింత వంటి ప్రక్రియలు పూర్తవుతాయని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడంలో పార్టీ సోషల్ మీడియా విభాగం కీలక పాత్ర పోషించాల్సి ఉంది.

**త్వరలో టెండర్లు.. ఆపై పనులు**

అల్లాదుర్గం – మెటల్ కుంట 48 కి.మీ రహదారి కోసం రూ.217 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో తదుపరి టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం రహదారి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దీంతో పదేళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యకు పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఇలాంటి కీలకమైన పనుల వివరాలను జీవో వచ్చినప్పటి నుంచి టెండర్ వరకు ప్రతి దశలో ప్రజలకు




తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ సోషల్ మీడియా విభాగంపై ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**రూ.900 కోట్లకు పైగా నిధులు.. ప్రచారం ఏది?**

కాంగ్రెస్ వర్గాల ప్రకారం మంత్రి దామోదర రాజనర్సింహ హయాంలో అందోల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.900 కోట్లకు పైగా నిధులు తీసుకురావడం జరిగిందని చెబుతున్నారు. రహదారుల అభివృద్ధికే భారీగా నిధులు మంజూరయ్యాయని పేర్కొంటున్నారు. ఇంతటి స్థాయిలో నిధులు మంజూరవుతున్నా.. వాటి వివరాలను గ్రామాల వారీగా, పనుల వారీగా, నిధుల వారీగా ప్రజలకు వివరించే ప్రచార వ్యవస్థ మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై ప్రశ్నించలేరా?**

ప్రతిపక్ష బీఆర్ఎస్ అభివృద్ధిపై విమర్శలు చేస్తున్న సమయంలో.. గత పదేళ్ల పాలనలో అందోల్ నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి, మంజూరైన నిధులు, పూర్తయిన ప్రధాన పనులపై కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ‘గత పదేళ్లలో ఏం చేశారు? ఇప్పుడు మంజూరవుతున్న నిధులు ఏ పనులకు? జీవో తర్వాత ఏ ప్రక్రియ జరుగుతుంది?’ అనే అంశాలను గణాంకాలతో ప్రజల ముందుంచితే ప్రతిపక్షాల విమర్శలకు సమర్థవంతమైన సమాధానం చెప్పవచ్చని కాంగ్రెస్ అభిమానులు అంటున్నారు.

**విజన్ ఉంది.. ప్రచార యంత్రాంగం బలపడాలి!**

మంత్రి దామోదర రాజనర్సింహకు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన విజన్, భవిష్యత్ అవసరాలపై ముందుచూపు ఉందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రాజెక్టులకు నిధులు తీసుకురావడమే కాకుండా, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై దృష్టి సారిస్తున్నారని చెబుతున్నాయి. అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడం కూడా అంతే ముఖ్యం. ఈ విషయంలో అందోల్ కాంగ్రెస్ క్యాడర్, సోషల్ మీడియా వారియర్లు ఇకనైనా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రభుత్వం నిధులు తీసుకొస్తున్నా.. ప్రతిపక్షాల ప్రచారమే ప్రజల్లో బలంగా వినిపించే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. అందోల్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలన్న లక్ష్యంతో నిధులు, అనుమతులు తీసుకురావడంలో మంత్రి దామోదర రాజనర్సింహ ముందుకు సాగుతున్నా.. ఆ అభివృద్ధి కథను ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యతను కాంగ్రెస్ క్యాడర్ ఎంతవరకు సమర్థవంతంగా నిర్వర్తిస్తుందన్నదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది.

## ఘనంగా పండగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవాలు

**తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్**

**చరిత్రపుటల్లో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన మహావీరుడు పండుగ సాయన్న ముదిరాజ్**


**చరిత్ర మరచిన ఓ వీరుడి గాథ పండగ సాయన్న ముదిరాజ్**



**జహీరాబాద్, ఆగస్టు 08(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో పండగ సాయన్న 135వ జయంతి ని పురస్కరించుకొని జహీరాబాద్ బస్టాండ్ నుండి ప్రధాన కూడలిని దాటుతూ అంబేద్కర్ గారి విగ్రహానికి వరకు బైక్ ర్యాలీలతో చేరుకో వడం జరిగింది. మొదటగా అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి పండుగ సాయన్న ముదిరాజ్ గారికి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్క రించుకొని మాట్లాడుతూ రాజ్యం భ్రష్టమై అవినీతి దోపిడి అన్యాయం పెరిగినప్పుడు ప్రజల్లో నుండి వీరులు ఉద్భవిస్తారు. అలా అన్యాయాన్ని ఎదిరించి అణగారిన వర్గాలకై గొంతు ఎత్తిన మహా పురుషుడు పండుగ సాయన్న ముదిరాజ్ భారత స్వాతం త్రోద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగు బాటు ఉద్యమాలలో రజాకార్ల రాజ్యం కొనసాగుతూ ఉండే అప్పట్లో రజాకార్లు భూస్వాములను గుప్పెట్లో పెట్టుకొని పరిపాలన కొనసాగించారు. వారిపరిపాలనకు వ్యతిరేకంగా రజాకార్ల మీద ఉక్కుపాదం మోపిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్. పెత్తందారులను కొట్టి పేదలకు పెట్టాడని బందిపోటు అన్నారు. రజాకార్లకు తిరుగుబాటు చేశాడని తల నరికేశారు. రాజ్యాంగం లోని హక్కుల కోసం ప్రశ్నిస్తే దేశద్రోహులు తీవ్రవాదులుగా ముద్ర వేస్తున్నారు. ఇది మన పాలకులు మనకు ఇస్తున్న బిరు దులు. వ్యవస్థను ప్రశ్నిస్తే మరణమే శాసనం అనే సందేశాన్ని ఈ దేశంలోనే పాలక వ్యవస్థలు ఇస్తున్నారు. కానీ వీరులకు మరణం ఉండదు. విప్లవాలకు అంతం ఉండదు అని మరోసారి నిరూపించిన పండుగ సాయన్న ముదిరాజ్ కి జయంతి శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం అధికారికంగా పండగ సాయన్న ముదిరాజ్ గారి జయంతిని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు విద్యా వేత్తలు ఉద్యమకారులు కార్యకర్తలతో పాటుభీమ్ ఆర్మీ నియోజకవర్గ నాయకులు మండల నాయకులు శంకర్ నరసింహ గోపాల్ బాలరాజు విజయ్ రాములు మహ మ్మద్ అలీం, సలీం నర్సింలు ముదిరాజ్, వెంకన్న ముదిరాజ్ ప్రేమ కుమార్ అనంతరం సదానంద్ రామచందర్ ధనరాజ్ అనంతరం బక్కన్న బుద్ధిస్ట్ రాహుల్ ,బీసీ సంఘ నాయకులు నర్సింలు ముదిరాజ్, సిద్దార్థ్ అడ్వకేట్ రాకేష్ ముదిరాజ్ శ్రీకాంత్ ముదిరాజ్ వెంకన్న ముదిరాజ్ తదితరాలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎండీ. తన్వీర్ జన్మదిన వేడుకలు

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్**



**జహీరాబాద్, ఆగస్టు 08(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ కోహీర్ మండల జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ ఎండీ.తన్వీర్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్ పట్టణ అధ్యక్షుడు ముజాఫర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎండీ.తన్వీర్ కు చైర్మన్ ఎం.అశోక్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, నియోజక వర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ కోహీర్ స్థానిక ఆసుపత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామ ర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితి పై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. వేగంగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తమ ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొందరికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.